# వాస్తవం డెయిలీ.కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

సోమవారం 20.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్

మానసాని కృష్ణా రెడ్డి

సంపాదకత్వం,సారథ్యంలో

నీతిని వీడకుండా

నిజాన్ని కప్పిపుచ్చకుండా

ఉన్నది ఉన్నట్లుగా

5యేండ్లుగా

నిరాటకంగా వెలువడుతూ

రెండు తెలుగు రాష్ట్రాల్లో

అశేష పాఠాకాదరణ పొందిన

నిఖార్సయిన

తెలుగు డిజిటల్ దినపత్రిక

వాస్తవం మీడియాకు

ఖాళీల మేర విలేకర్లు కావలెను



వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

2025-12-27
https://www.vasthavam.com/

అదుపులేని విమర్శలు

సీఎం రేవంత్ రెడ్డి నోటి నుంచి తీవ్రమైన భాష రావడం దురదృష్టకరం.తాజాగా కొడంగల్ వేదిక మీద నుంచి కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావుల మీద సీఎం రేవంత్ రెడ్డి వాడిన తీవ్ర పదజాలంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# అనవసర శపథాలు

సీఎం నోటి నుంచి ఆ మాటలా?

2

సీఎం రేవంత్ రెడ్డి తన ప్రతిష్ఠను తనే తగ్గించుకునేవిధంగా మాట్లాడుతున్నారు. తరచూ ఆయన మాజీ సీఎం కేసీఆర్ మీద వాడుతున్న భాష పూర్తిగా అభ్యంతరకరంగా ఉంటోంది. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా కొన సాగిస్తుండటం గమనార్హం. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి నుంచి వచ్చే ప్రతీ మాటను ప్రజలు సీరియస్‌గా తీసుకుంటారు.

- బీఆర్ఎస్‌కు పడింది కామానే..
- అధికారపక్షానికి ప్రధాన ప్రత్యామ్నాయం కారే
- కారు,కమలం కలిసే ఛాన్స్?
- హామీల అమలుతోనే రేవంత్‌కు భవిష్యత్
- జనంలో చాపకింద నీరులా సర్కార్ వ్యతిరేకత
- క్షేత్రస్థాయిలో ఉన్న నిజం అదే
- అదుపులేని విమర్శలతో అనర్థమే

కె.ఆర్ ఉన్నమాట

వివరాలకు..

9618616110

8074124190


వాస్తవం డెయిలీ.ఇన్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

## ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి




వాస్తవం : మంథని

ఆదివారం మథనిలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటి యూ) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి మంథనిలోని అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహాలక్ష్మి స్కీంను ఆర్టీసీ కార్మికులు విజయవంతం చేస్తున్నారని, ఈ క్రమంలో వారు అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. సమ్మె కార్మికుల హక్కు అని, దానిని నిర్వీర్యం చేసే చర్యలు ప్రభుత్వం విడనాడాలని అన్నారు. విద్యుత్ బస్సుల పేరుతో కార్మికులను ఇతర రీజియన్లకు పంపే చర్యలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యమానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వేల్పుల సురేష్, కార్మిక సంఘం నాయకులు సర్వర్, రవీందర్ పాల్గొన్నారు.

## సుద్దాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు




### ప్రజల దాహం తీర్చిన సర్పంచ్ స్వప్న

వాస్తవం : చెన్నూర్ ఆర్ సి

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ స్వప్న గ్రామంలో పనుల నిమిత్తం వచ్చి పోయే ప్రజల దాహార్తిని తీర్చడానికి వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నారు . ప్రజలు పనుల నిమిత్తం బయటకి వచ్చే ముందు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పనులను త్వరగా ముగించుకొని వడదెబ్బకు గురికాకుండా నీటిని ఎక్కువగా త్రాగాలని తద్వారా వేసవి ఎండ తీవ్రతనుండి రక్షించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వార్డు మెంబర్ లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఫ్రీజర్ బాక్స్ వితరణ




వాస్తవం : మోత్కూర్

లయన్స్ క్లబ్ హైదరాబాద్ జూబ్లీహిల్స్ క్లబ్ సహకారంతో పాటిమట్ల గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ (60,000) ది డొనేట్ చేయడం జరిగింది. ఈ ఫ్రీజర్ బాక్స్ పాటిమట్ల గ్రామ పంచాయతీలో ఉంటది. ఇది ఎవరికి కావాలి అన్న ఫ్రీ గా ఇవ్వడం జరుగుతుంది .పిక్ అప్ డ్రాప్ మీదే ఈ కార్యక్రమంలో రాజమత ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ రెడ్డి టీం సభ్యులు రాజేష్ రచ్చ సర్వరెడ్డికమలమ్మ శ్రీ రాజమత ఫౌండేషన్ ఎడ్యుకేషన్ సెంటర్ పిల్లలు గ్రామ సర్పంచ్ బండ రామ విజయ్‌రెడ్డి గ్రామప్రజలు పాలుగొనడం జరిగింది.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ ఘన వేడుకలు

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వాసాల హరి ప్రసాద్ అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవాన్ని ముఖ్య అతిథులతో ప్రారంభించి ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 6 వ వార్డ్ కౌన్సిలర్ దూడం రజని -శ్రీనివాస్ మాట్లాడుతూ ....మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నెహ్రూనగర్ జిల్లాలో నెంబర్ వన్ పాఠశాలగా కొనసాగుతుందని, విద్యార్థులలో విద్యా నైపుణ్యాలు బాగున్నాయని, కావాల్సిన పాఠశాల మౌలిక వసతులు బాగున్నాయని, ఎస్ హెచ్ వి ఆర్ లో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిందని, ఉపాధ్యాయు లు సమిష్టికృషితో పనిచేస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. విశిష్ట అతిథి ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్య రేఖ మాట్లాడుతూ.... ఈ పాఠశాలలోని విద్యార్థులు అన్ని రంగాలలో చక్కని ప్రతిభను చూపుతున్నారని, ఉపాధ్యాయులు చొరవ అద్వితీయమనీ పేర్కొన్నారు. ఏ ఏ పి సి చైర్ పర్సన్ చిలుక అరుణ, ఎస్ డి సి చైర్ పర్సన్ అరుకాల లావణ్య, వైస్ చైర్పర్సన్ బొజ్జ సత్యనారాయణ, పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారాన్ని అందజేయాలని ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని, విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, శివతాండవ నృత్యం, నరసింహావతారం స్కిట్లు, మిస్టర్ జానపద నృత్యాలు, పాటలు, ఉపన్యాసాలతో ఆనందోత్సాహాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో సహాయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీరామోజు వేణు, సిద్దంశెట్టి శ్రీనివాస్, రిటైర్డ్ హెచ్ఎం కేశవరాజు గణేష్, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, లక్ష్మి నరసింహ స్వామి, వేద ప్రకాష్ జోషి, చందన, కరుణ, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డి పర్యటన వేళ..

### కాటారం 'బస్టాండ్' గోడు వినిపించేనా?

వాస్తవం : కాటారం

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, కాటారం మండల కేంద్రంలోని దశాబ్దాల నాటి 'బస్టాండ్' సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది. మండల కేంద్రంగా, ఐదు రహదారుల కూడలిగా ఉన్న కాటారంలో కనీసం బస్సు నిలయం లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎం పర్యటన సందర్భంగానైనా ఈ సమస్యకు మోక్షం లభిస్తుందా అని ప్రయాణికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ?దశాబ్దాల నిరీక్షణ.. తీరని అవస్థలు కాటారం మీదుగా నిత్యం వందలాది ఆర్టీసీ బస్సులు హన్మకొండ, మంథని, భూపాలపల్లితో పాటు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లకు వెళ్తుంటాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఈ మండల కేంద్రంలో ప్రయాణికులు తలదాచుకోవడానికి కనీసం షెడ్డు కూడా లేదు. మహిళలు, వృద్ధులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రోడ్డుపైనే బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారు. మరుగుదొడ్లు, తాగునీటి వంటి కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు..ప్రమాదకరంగా మారిన ప్రయాణం నిర్దేశిత బస్టాండ్ లేకపోవడంతో డ్రైవర్లు బస్సులను ప్రధాన రహదారిపైనే ఆపుతున్నారు. ప్రయాణికులు బస్సు ఎక్కేందుకు రోడ్డు మధ్యలోకి పరుగులు తీయాల్సి రావడంతో ట్రాఫిక్ సమస్య కూడా జటిలంగా మారుతోంది. గత పాలకులు ఎన్నో హామీలు ఇచ్చి చేతులెత్తేశారని, ఇప్పుడు తమ ప్రాంతంపై ప్రత్యేక అభిమానం చూపే సీఎం రేవంత్ రెడ్డి ఈ సమస్యపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని కాటారం బస్టాండ్ నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని, ఆధునిక వసతులతో కూడిన బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. "ప్రజా పాలనలోనైనా మా దశాబ్దాల కష్టాలు తీరాలి" అని వారు కోరుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ పర్యటనలో బస్టాండ్ నిర్మాణానికి స్పష్టమైన ప్రకటన చేస్తారని కాటారం వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తేజస్వీ సూర్యను పార్లమెంట్ నుండి బహిష్కరించాలి

### టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్

వాస్తవం : శేర్లింగంపల్లి

తల్లి చంపి బిడ్డను ఇచ్చిండ్రు అంటూ గతంలో బీజేపీ అగ్రనేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేయగా వాటికి కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని అవమానిస్తూ భారత పార్లమెంట్ లోక్ సభలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాష్ట్ర ఆవిర్భావాన్ని మతపరమైన అంశాల ఆధారంగా ఏర్పడిన దాయాది దేశం పాకిస్థాన్ విభజనతో ముడి పెట్టడం బిజెపి పార్టీకి తెలంగాణ పట్ల ఉన్న వ్యతిరేకతను సూచిస్తోందని. దేశంలో మతం, కులం, ప్రాంతం ఆధారితంగా విభజన అరాజకీయం చేస్తున్న బీజేపీ పార్టీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదని టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాష్ట్రానికి తీసుకొనిరాకుండా , ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతుంటే మౌనంగా చూస్తూ ఉండడం బానిసత్వానికి నిదర్శనమన్నారు. పార్లమెంట్ లో తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా చందానగర్ లో కాంగ్రెస్ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతూ వెంటనే బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు , సమాజం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని, తేజస్వీ సూర్యను పార్లమెంట్ నుండి బహిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ ను బలపర్చారు. క్షమాపణ చెప్పకపోతే ప్రజాస్వామ్యయుతంగా నిరసన కార్యక్రమాలు ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రఘుపతి రెడ్డి, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం, సేవా కార్యక్రమాలకు ఐదేళ్లు

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు సన్మానం

వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సపకారంతో పేదలకు, అన్నార్తులకు అన్నదానం, సేవా కార్యక్రమాలకు ఐదేండ్లకు చేరింది.కరోనా కష్టకాలం నుండి గత 5 సంవత్సరాలుగా అన్నదాన సేవా కార్య క్రమాలలో విశిష్టసేవలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులను ఆదివారం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ సన్మానించారు.అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న 1825 వ రోజుగా అన్నదానం...దాతల సహకారంతో అన్నార్తులకు, పేదలకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో గత 5 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీ గణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అలాగే గత 5 సంవత్సరాలుగా అన్నదానం, సేవా కార్యక్రమాలకు విరాళాలు అందిస్తు ట్రస్ట్ ద్వారా చేసే కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు శ్రేయోభిలాషు లకు, ప్రతీరోజు క్రమం తప్పక పత్రికల్లో ప్రచురిస్తున్న పాత్రికేయ మిత్రులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు అలాగే ట్రస్ట్ ద్వారా చేసే కార్యక్రమాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందని, నేటి అన్న దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు-స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ -జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ- సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ -శరత్ చంద్ర దంపతులు, శిరీష- సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు, ఇతర త్ర కార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, 9246939388 నంభర్ కు సంప్రదించా లని, ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, మధు కవిత, తోట రాజు (కౌన్సిలర్), డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, వొడ్యాల వేణు, పొలాస రాజేందర్, నక్క వేణు , గజ్జెల శ్రీనివాస్, సగ్గు రాహూల్, పసుల శ్రీధర్, ఏలేశ్వరపు సాయినాథ్, మఠం శివకుమార్, సిన్నన్ ముబారిక్, తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం లోని మామిడిపెల్లి లో ఐకేపీ,ప్యాక్స్ రెండింటిలో వరిధాన్యం కోనుగొలు కేంద్రాలను ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి , గోదాం అధికారి, గ్రామపంచాయతీ సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాల్లపెల్లి ప్రభాకర్ డైరెక్టర్ లు ససాల మల్లారెడ్డి, నాయిని ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు బోయిని దేవరాజు, సర్పంచ్ లు తిరుపతి, గౌతమి ప్రశాంత్, లచ్చున్న, కాంగ్రెస్ పార్టీ జిల్లాప్రదాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా, మాజీ జడ్పీటీసీ బండ నర్సయ్య, పార్టీ సీనియర్ నేత బోర్ర రవి, గ్రామశాఖ అధ్యక్షులు జూకంటి మల్లేశం, ఎక్కలదేవ్ శ్రీనివాస్,నీరటి సంజీవ్,కిషన్ రెడ్డి,రాంరెడ్డి,లింగారెడ్డి,సాగర్ ,స్వామి,మహిళ సంఘూ అధ్యక్షులు, ఐకేపీ ఏపిఎం, ,సీసీ లు,సెంటర్ ఇంఛార్జి లు ప్యాక్స్ సీఈఓ కేశవులు, రైతులు పాల్గొన్నారు.

# వేసవి ఎండలతో కిడ్నీ రోగులు జాగ్రత్తగా ఉండాలి

## కిడ్నీ వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీనివాసరావు

వాస్తవం : మోత్కూర్

వేసవి ఎండలు మండిపోతున్నాయని కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎంతో అప్రమత్తలతో వ్యవహరించాలని హైదరాబాద్ రామంతపూర్ మ్యాట్రిక్స్ హాస్పిటల్ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మోత్కూరులో శ్రీ లక్ష్మీనరసింహ ఆసుపత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ మోత్కూరు మండల శాఖ , మ్యాట్రిక్స్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వేసవి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కిడ్నీ రోగులు స్వచ్ఛమైన నీరు తాగాలని, వేసవిలో అధికంగా నీరు తాగాలని, కిడ్నీ డాక్టర్ల సూచన మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ వేసవిలో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇలాంటి శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంలో 112 మంది రోగులకు వైద్య పరీక్షలు బీపీ, షుగర్, కిడ్నీ పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందజేశారు. శిబిరంలో డయాబెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ గురు రాజ్ కులకర్ణి ,ఆర్థోసర్జన్ డాక్టర్ రాజకుమార్, రెడ్ క్రాస్ మండల అధ్యక్షుడు ఓ సత్యనాద్ , జిల్లా డైరెక్టర్ ఎస్. ఎన్. చారి, ప్రతినిధులు సీ.అనిల్ ,కె నర్సిరెడ్డి యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, శివ, మ్యాట్రిక్స్ హాస్పిటల్ మేనేజర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదు

## కోనరావుపేట ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి



వాస్తవం : కోనరావుపేట


మద్యం సేవించి వాహనాన్ని నడిపిస్తే జరిమానా తో పాటు జైలు శిక్ష తప్పదని కోనరావుపేట ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధి లో మం దు తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి రూ.5000 జరిమానా, రెండు రోజుల శిక్ష, ఇద్దరికి రూ.3000 జరిమానా, ఒక రోజు జైలు శిక్ష మొత్తం నలుగురికి న్యాయమూర్తి ప్రవీణ్ శిక్ష తో పాటు రూ. 16000 జరిమానా విధించారని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్ కార్యక్రమం లో భాగంగా మద్యం సేవించి వా హనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిం చారు.మందు తాగి వాహనాలు నడిపే వారికీ జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు.

# కోర్టు కేసుల్లో ఉన్న భూమికి వెంచర్ అనుమతులెలా ఇచ్చారు..?

## న్యాయంగా మాకు రావాల్సిన వాటా మాకివ్వండి

వాస్తవం : తిరుమలగిరి

నాగారం, ఈటూరు గ్రామ పరిధిలోని ప్రగతి నగర్ సమీపంలో 125 నుంచి 130 వరకు ఉన్న సర్వే నంబర్లలో సుమారు 20 ఎకరాల భూమిలో మాకు రావాల్సిన వాటా ఇవ్వండి అంటూ సుమిత్రమ్మ కోరారు. ఈ విషయం పై సుమిత్రమ్మ భర్త మోహనరెడ్డి స్పందిస్తూ ఇట్టి భూమిలో మొత్తం ఎనిమిది మందికి వారసత్వ హక్కులు ఉన్నాయని, అందులో తన భార్యకు 5 ఎకరాల వాటా ఉందని తెలిపారు. న్యాయంగా రావాల్సిన వాటాను పంచి ఇవ్వకుండా అన్నదమ్ములు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తమ ప్రమేయం లేకుండా భూమిని విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమి పై కేసు కోర్టు పరిధిలో ఉండగా వెంచర్ అనుమతులు ఎలా ఇచ్చారు, అసలు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా క్రయవిక్రయాలు ఎలా చేస్తున్నారనే అంశంపై అధికారులను ప్రశ్నిస్తున్నారు. తాము పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదన్నారు. మరోవైపు కోర్టు ద్వారా తుదితీర్పు తమకు అనుకూలంగా వచ్చిందన్నారు. అక్రమంగా జరుగుతున్న భూమి విక్రయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.






# మహిళా పాలిటెక్నిక్కళాశాల, నారాయణ షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన



వాస్తవం : అందోల్

అగ్నిమపాక వారోత్వలలో భాగంగా ఆదివారం నాడు జోగిపేట ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసగౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, నారాయణి షాపింగ్ మాల్ లో అగ్నిప్రమాదాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వాణి, కళాశాలసిబ్బంది.నారాయణి షాపింగ్ మాల్ మేనేజర్ ఎండి,పండరి , ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ రామ్ బాబు స్టేషన్ ఫైర్ ఆఫీసర్, శ్రీనివాస్ గౌడ్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జనగణన చేయాలి

### జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి
### జనగణన 2027పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు జిల్లాలో శిక్షణ ప్రారంభం



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

జనగణన – 2027 ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీబీ శ్రీనివాసాచారి సూచించారు.జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ, గంభీరావుపేట, తంగళ్ళపల్లి, కోనరావుపేట, వేములవాడ రూరల్ మండలంలో ఆదివారం శిక్షణను మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. వేసవి నేపథ్యంలో ఛార్జ్ అధికారులు తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో శిక్షణకు హాజరయ్యే వారికి భోజనం, ఇతర వసతులు, సరైన విధంగా కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శిక్షణ కేంద్రాలను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పరిశీలించారు.మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 9 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు.ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు.శిక్షణలో జన గణన జిల్లా ఇంచార్జి తిరుపతి, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ మైనింగ్ స్టాఫ్ ఆత్మీయ సమ్మేళనం



**వాస్తవం : గోదావరిఖని**

ఆదివారం ఆర్ఎ ఓసి క్లబ్,గోదావరిఖని లో నిర్వహించిన జీడీకే 5 ఇంక్లైన్ "రిటైర్డ్ మైనింగ్ స్టాఫ్ ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమంలో జన నేత,నాయకులు పెర్క శ్యామ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన పెర్క శ్యామ్,సింగరేణి అభివృద్ధికి రిటైర్డ్ కార్మికుల సేవలు అమూల్యమని పేర్కొన్నారు.తమ యవ్వనాన్ని సంస్థ అభివృద్ధికి అంకితం చేసిన ఈ కార్మికులు సమాజానికి ఆదర్శమని అన్నారు.సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణలో ఎప్పుడూ ముందుండే బాధ్యత తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని,తమ అనుభవాలను పంచుకున్నారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

# చివరి వరి గింజను కొనుగోలు చేస్తాం

### కొనుగోలు కేంద్ర ప్రారంభంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నరేష్



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నరేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం నగేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కూడా కొనుగోలు చేస్తామని,దీని కోసం జిల్లాలో 247 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా మూడు లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు నిర్ణయించామని,దీని ద్వారా 23 బాయిల్డ్ రైస్ మిల్లులకు, ఆరు రా రైస్ బిల్లులకు ధాన్యం సరఫరా చేయుటకు సిద్ధం చేశామని రైతులు ఇట్టి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, క్వింటాలకు 2390 , 2370గా నిర్ణయం చేసి కొనుగోలు చేస్తామని వెంటనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, గ్రామం సర్పంచ్ మాందాల శారద, ఉప సర్పంచ్ అనపర్తి నరేష్, వార్డ్ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, వార్డు సభ్యులు అర్సం లావణ్య, ఈసరి శిల్ప, గుంటపల్లి నారాయణ, పాటి సుధాకర్, తూమ్ గణేష్ ,పిట్ల మనోహర్, లెక్కే సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్ లు,,ఐకెపి సభ్యులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహరహిత జిల్లానే లక్ష్యం



**వాస్తవం : మోత్కూర్**

జస్ట్ రైట్స్ వారి సౌజన్యంతో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య మోత్కూరు, అడ్డగుడూరు , గోవిందాపురం,పరిధిలోని పలు చర్చిలలో బాల్యవివాహాల నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యగా 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి చైల్డ్ లైన్ అధికార యంత్రాంగానికి సమాచారం "బాల్య వివాహ రహిత" జిల్లాగా ప్రకటించడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి సమాచారం ఇవ్వాలని......అవగాహన కల్పించడం జరిగింది.ఈకార్యక్రమంలో పలు సంఘాల చర్చి ఫాదర్లు , పాస్టర్లు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందజేత

### కిరణ్ కుమార్ యాదవ్



**వాస్తవం : మనోహరాబాద్**

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని వారి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసినట్లు మెదక్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ యాదవ్ తెలిపారు.వివరాల్లోకి వెళ్తే మేడ్చల్ కి అత్వెల్లి కి మధ్యలో ఉన్న డంప్యాడ్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని వర్జినియా సిటీ విలాస్ అసోసియేషన్ తరపున లికిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు.ఎంపీ ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ యాదవ్ తో పాటు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయి సెస్టోబాల్ క్రీడలో ప్రశంస పత్రాలు

### అందుకున్న గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు



**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

ఆదివారం తెలంగాణ రాష్ట్ర సెస్టోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడలు జగిత్యాల జిల్లా మల్యాలలో జరుగుతున్న క్రీడల్లో గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి ప్రశంస పత్రాలు తెలంగాణ సెస్టో బాల్ అసోసియేషన్ బాధ్యులు ఓదెల్ యాదవ్ చేతి మీదుగా అందుకున్నారు.విద్యార్థులు ఎస్.వరసిద్దు,కే శ్రీనాథ్,సాయి చరణ్,జశ్వంత్, మహేందర్,సుప్రీత్ ప్రతిభ చాటారు.ఈ విషయం పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి,జాతీయస్థాయి కి కూడా అర్హత సాధించాలని,వారి యొక్క క్రీడా నైపుణ్యాన్ని అభినందించారు.విద్యార్థుల పట్ల పాఠశాల కరస్పాండెంట్ రజనీదేవి,ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్,ఉపాధ్యాయులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
JSS JOURNALISTS SANKSHEMA SANGAM
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



వాస్తవం : ముప్కాల్ నిజామాబాదు

ముప్కాల్ కేజీబీవీ పాఠశాలను ఆదివారం రోజు జిల్లా విద్యాధికారి అశోక్ పరిశీలించారు. వంటశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల విద్య నైపుణ్యాలను గుర్తించారు. పాఠశాల చుట్టు నిర్మాణం అవుతున్న ప్రహరి పనులను సైతం పరిశీలించారు.పాఠశాలకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బంది కరంగా ఉంటుందని ఎస్వో వినోద జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు.కార్యక్రమంలో పాఠశాల ఎస్వో జి.వినోద, అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## నాగంపేట్ గ్రామంలో వైద్య సేవలు



వాస్తవం : ముప్కాల్

నవీన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉదయం నాగంపేట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డా" విజయ్ రోగులకు ఉచితంగా కంటి చికిత్సలు చేపట్టి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా" విజయ్, గ్రామ సర్పంచ్ దాసరి గంగాధర్, ఉప సర్పంచ్ మదన్, వార్డ్ సభ్యులు సురేష్, నారాయణ, రవి, సాయి గణేష్, ఆసుపత్రి స్టాఫ్ మునిష్ శారద, యువ నేస్తం సోషల్ సర్వీస్ సంస్థ సభ్యులు వినయ్, ప్రశాంత్, నవీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లిలో ఫిజియోథెరఫీ చికిత్సలు



వాస్తవం : ముప్కాల్

వేంపల్లి గ్రామంలో ఆదివారం రోజు ఉదయం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరఫీ చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామస్తులు సౌకర్యార్థం వైద్య సేవలు గ్రామంలో అందిస్తున్నట్లు తెలిపారు.వైద్య పరీక్షల అనంతరం కంటిచూపు లోపంతో ఉన్న వారిని గుర్తించి, అట్టి వారికి ఆపరేషన్లు చేసి కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంలో వేంపల్లి సర్పంచ్ మహేష్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, హెల్త్ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు..






# ప్రతిభా రికార్డుల గ్రంథంలో ఆర్మీ సైనికుడు డాక్టర్ పెరుక రాజుకు స్థానం

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ సైనికుడు డాక్టర్ పెరుక రాజు అసాధారణ సాహిత్య ప్రతిభకు గుర్తింపుగా, రాజు పేరు ప్రతిభా రికార్డుల గ్రంథంలో నమోదు అయింది.సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన రచనల ద్వారా రాజు చూపుతున్న విశిష్ట ప్రతిభకు ఈ గౌరవం లభించింది. సాధారణంగా వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ కనపరిచిన ముఖ్యుల్లో కొందరికి మాత్రమే స్థానం దక్కుతుంది.ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ రాజు కి స్మారక చిహ్నం (మెమెంటో), శాలువా, పతకం (మెడల్), రికార్డు పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు డాక్టర్ రంజిత్, సుప్రీం కోర్టు జడ్జ్ బురుగుల మధుసూదనరావు, చిత్ర దర్శక-నిర్మాత జి విజయ్ కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త రాజశేఖర్, నిర్మాత విక్కు నాయక్, నటి నమ్రత, విద్యావేత్త ఆంజనేయులు, తదితర సాహితీ, విద్యా రంగ ప్రముఖులు పాల్గొన్నారు.యువత, విద్యార్థులు, సాహిత్యాభిమానులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ ముద్దుబిడ్డగా పేరుగాంచిన డాక్టర్ పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖలోని ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో సేవలందిస్తున్నారు. జాతీయ కవిగా, గేయకవిగా, రచయితగా, అనువాదకుడిగా రాజు అనేక భారతీయ భాషల మధ్య భావాలు, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందారు.సాహిత్యంతో పాటు




సామాజిక సేవలోనూ డాక్టర్ రాజు ముందంజలో ఉన్నారు. పేద ,అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో "మై గిఫ్ట్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు. "ప్రోత్సహించడమే నిజమైన బహుమతి" అన్నది ఆయన జీవన సిద్ధాంతం.ఈ ఏడాదిలోనే డాక్టర్ పెరుక రాజు ఏడు ప్రతిష్ఠాత్మక సాహితీ పురస్కారాలు అందుకున్నారు. స్వర్ణ కంకణం, నంది అవార్డు, జాతీయ ఉత్తమ కవితా పురస్కారం వంటి గౌరవాలతో పాటు అనేక గుర్తింపులు పొందుతూ జాతీయ స్థాయిలో ప్రముఖ సాహిత్య స్వరంగా ఎదిగారు. ఆంగ్ల పత్రికల్లో ఆయన రోజువారీ కాలమ్స్ రాస్తూ సాహిత్య చింతనను విస్తరిస్తున్నారు.డాక్టర్ రాజు కి లభించిన ఈ గౌరవం ఆయన సాహిత్య ప్రతిభకే కాకుండా, జాతీయ విలువలు, సామాజిక బాధ్యత, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.డాక్టర్ రాజు ని పలువురులు అభినందించారు.

## రెడ్డి కార్పొరేషన్‌కు సుముఖత చూపని కాంగ్రెస్

### కాలయాపనతో నిర్లక్ష్యం, వినతి పత్రాలు ఇచ్చినా శూన్యం రెడ్డి జేఏసీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి

వాస్తవం : హుస్నాబాద్

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, కాలయాపనతో నిర్లక్ష్యం చేస్తూ వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం లేదని రెడ్డి సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఆదివారం పోతారం (ఎస్) లో రెడ్డి సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు ముగుస్తున్న కూడా 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని రెడ్డిలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. గతంలో పిసిసి అధ్యక్షులుగా పనిచేసిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అనేక బహిరంగ సభల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడితే తప్పకుండా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, రెడ్డి నిరుపేదలను ఆదుకుంటామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటను మర్చిపోయారని గుర్తు చేశారు. రెడ్డి



సంఘాల నాయకులు అనేక మంది పెద్దలను కలిసి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా కాలయాపన చేస్తు నిర్లక్ష్యం చేస్తున్నారే తప్ప రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవడం లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని, రేపు అనగా 21 న సిద్దిపేట జిల్లా రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దూది దుర్గారెడ్డి తో పాటు రామచంద్రారెడ్డి, పార్థీవ రెడ్డి, ఐలేని గాల్ రెడ్డి, గూడ పద్మా రెడ్డి, పోతారం రెడ్డి సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఆలేటి కొండల్ రెడ్డి, మాధవరెడ్డి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో గంభీరావుపేట నుంచి భారీ చేరికలు

వాస్తవం : గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్, 40 మంది అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు.ఆదివారం రోజున కల్వకుంట్ల కవిత సమక్షంలో గంభీరావుపేట మండలం నుంచి భారీగా తరలివచ్చిన మద్దతుదారులతో కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూర సురేష్ మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా యువత, మహిళలు సంఘటితం కావాలని అన్నారు. తెలంగాణ జాగృతి వేదికగా నియోజకవర్గ సమస్యలపై నిరంతరం పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా ఉపాధ్యక్షు




లు సతీష్ కుమార్, జాగృతి నాయకులు ఎర్ర నర్సయ్య, రంగారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం



వాస్తవం : ముప్కాల్

కొత్తపల్లి గ్రామంలో చలివేంద్రం స్థానిక సర్పంచ్ నిశాంత్ ఆదివారం రోజు ఉదయం ప్రారంభించారు. గ్రామస్తుల సౌకర్యార్థం రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ చలివేంద్రంను ప్రారంభించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నిశాంత్, ఉప సర్పంచ్ సురేష్ గౌడ్, వార్డు సభ్యులు శేఖర్, ప్రవీణ్, అరుణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# పేదల ఆస్పత్రిలో విధులకు దుమ్మాలు కొడుతున్న సిబ్బంది



వాస్తవం : తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధుల పట్ల నిర్లక్ష్యంగా సిబ్బంది ఉన్నారని యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ అన్నారు. 24 గంటలు ప్రజలకి అందుబాటులో ఉండాల్సిన స్టాఫ్ నర్సులు మరియు సిబ్బంది హాస్పిటల్ కి తాళాలు వేయడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకి అవసరమైన ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నా.! ఇలాంటి సిబ్బంది వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడంతో పాటు ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది పై అధికారులు కఠినమైన చర్యలు తీసుకొని ప్రజల కి న్యాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా జిల్లా కోర్డినేటర్ గద్దల అందీప్, ఆసుపత్రి కి వచ్చిన వారు తదితరులు పాల్గొన్నారు.

# కారు యాక్సిడెంట్‌లో ప్రైవేట్ టీచర్ మృతి



వాస్తవం : హుస్నాబాద్

కారు అదుపుతప్పడంతో ప్రైవేటు టీచర్ మృతి చెందిన విషాద ఘటన భీమదేవరపల్లి శివారులో చోటుచేసుకుంది. హుస్నాబాద్ మండలంలోని పోతారం(ఎస్) గ్రామానికి చెందిన చిలుమల్ల భాస్కర్ గతంలో హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేశారు. కాగా ప్రస్తుతం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ స్కూల్ లో హై స్కూల్ బయాలజీ టీచర్ గా బోధన అందిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం కావడంతో కారులో వెళ్తున్న క్రమంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గ్రామ శివారులో కారు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెల్లడంతో అక్కడికక్కడే మృతి చెంది.

# వివిధ సంస్థలనుండి 30 కుటుంబాలు సిపిఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీలో చేరిక

వాస్తవం : తిరుమలగిరి

ఈదుల యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో తిరుమలగిరి ప్రాంతం నుండి వివిధ సంస్థలనుండి సిపిఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీ లో చేరడం ఈప్రాంత ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడానికి దోహదపడుతుందని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే. అనంతరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి ప్రాంతం ప్రజా ఉద్యమాలకు కేంద్రంగా ఉన్నదన్నారు. ఈప్రాంతంలో దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయన్నారు. ఎంతో మంది విప్లవ కారులు ఈ ప్రాంతం నుండి ప్రజానాయకులుగా ఉద్యమ ప్రస్థానంలోకి వచ్చి ప్రజల హక్కులకోసం పనిచేసిన చరిత్ర ఉన్నదని అన్నారు. సిపిఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా లో పీడీత ప్రజలకోసం నిరంతరం ఉద్యమాలు చేస్తుందని, అలాగే ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న నిర్బంధాలు సైతం లెక్క చేయకుండా ప్రజల పక్షాన దృఢంగా నిలబడి పోరాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్రాహ్మణీయ హిందూత్వ భావజాలంతో దేశ ప్రజలను విభజించి పాలిస్తూ ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చులు పెడుతూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ మాటలతో పరిపాలన చేస్తూ కాలయాపనచేస్తుందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యూ)రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రాంసింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కె మదార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి, ఈదుల యాదగిరి, ఎండి జానీ బేగం, చాగంటి నర్సమ్మ, కుంటూరి కుమారి, తోట మంగమ్మ, ఎం విజయ, దాసరి లక్ష్మీ, దొండ విజయ, కాళ్ళ సోమలక్ష్మి, తోట పద్మ తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వాస్తవం : రుద్రంగి

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. రుద్రంగి మండల కేంద్రంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. పండించిన వరి ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్మకుండా కేంద్రంలోని అమ్ముకొని ప్రభుత్వ మద్దతు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ లు బాణాల లావణ్య- రవీందర్ రెడ్డి, ఇందూరి మధు, ఈసరి శ్రీనివాస్, గోపిడి రవీందర్ రెడ్డి, అల్లూరి సంతోష్ రెడ్డి, నాగుల శంకరయ్య, ఏనుగుల లచ్చిరెడ్డి, మహమ్మద్ ఖరీమ్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గం, కాంగ్రెస్ సినీయర్ నాయకులు, అధికారులు రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# రైతు రారాజు కావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## లింగంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## దళారులను ఆశ్రయించవద్దు

## మద్దతు ధర కోసం ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలి

వాస్తవం : వేములవాడ

తెలంగాణ రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావాలని, రైతే రారాజుగా నిలవాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, స్థానిక సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేములవాడ గ్రామీణ మండలం లింగంపల్లి గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఊరూరా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రైతులకు సాగు పెట్టుబడి సాయం అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, రేపటి నుండే రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. ?ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే అర్హులైన రైతులకు రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ నియోజకవర్గంలోని రైతాంగానికి సాగునీరు, మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబుబాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వకుళభరణం శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ కనికరపు రాకేష్. డైరెక్టర్లు చెరుకు శంకర్, దైత కుమార్, ఖమ్మం గణేష్, స్థానిక మండల నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# లేబర్ కార్డుతో కుటుంబ భద్రత

## కన్య గారి నరసింహారెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్



భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డులు తీసుకొని కుటుంబ భద్రత తోపాటు ప్రభుత్వం అందించే పథకాలతో లబ్ధి పొంద వచ్చని సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కో శాధికారి కన్య గారి నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం రాజేంద్రనగర్ సిపిఐ కార్యాలయం దేవరాజ్ భవన్ లో అర్హులైన కార్మికులు లేబర్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ కు చెందిన చాలామంది భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు లేకుండానే పనులు చేస్తున్నారని అన్నారు. లేబర్ కార్డు తీసు కోవడం వల్ల కార్మిక శాఖ నుండి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ప్రమాద బీమా, పిల్లల చదువుకు ఉప కార వేతనాల తోపాటు పలు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతుందన్నారు. చింతల్ మెట్, శివరాంపల్లి, రాజేంద్రనగర్, హైదర్గూడా, బుద్వేల్ లేబర్ అడ్డాల కు చెందిన 60 మంది కార్మికులతో లేబర్ కార్డు కొరకు దరఖాస్తు చేయించడం జరిగిందన్నారు. గతంలో దరఖాస్తు చేస్తున్న వారికి కార్డులను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా, జిల్లా కౌన్సిల్ సభ్యులు జె. ఆనంద్ గౌడ్, జే. విజయ్ ఆనంద్ గౌడ్, జి. సత్యం, జె. సదానంద గౌడ్, కుక్కునూరు వాణి, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సత్తెమ్మకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నీటి నివాళి



వాస్తవం : వేములవాడ

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారానికి చెందిన ప్రముఖ ఉద్యమకారురాలు తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ... ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించడమే కాకుండా, స్వయంగా పాడె మోశారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో సత్తెమ్మ చురుకైన పాత్ర పోషించారు.ఉద్యమ సమయంలో ప్రతిరోజూ పాల్గొంటూ, "జై తెలంగాణ" నినాదమే ఊపిరిగా జీవించిన ధీరవనిత ఆమె.స్వరాష్ట్ర సాధన కోసం సత్తెమ్మ చేసిన పోరాటం, ఆమె అంకితభావం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ కేటీఆర్ ఆమెకు కన్నీటి వీడ్కోలు పలికారు.

# జెఎస్ఎస్ జాతీయ,రాష్ట్ర అధ్యక్షులను కలిసిన పెద్దపల్లి నూతన కమిటీ

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి



జర్నలిస్టు సంక్షేమ సంఘం (జేఎస్ఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా వెన్నంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్‌లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం కృషి చేయాలని ఇండ్ల స్థలాల కోసం,ఫీజు రాయితీ,జర్నలిస్టుల అక్రమ అరెస్టు ,అక్రిడేషన్ల గురించి పోరాడాలని,రాబోయే రోజుల్లో జెఎస్ఎస్ నీ పెద్దపల్లి జిల్లాలో బలోపేతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బందెల రాజశేఖర్,జిల్లా ఇన్చార్జి కన్నూరి రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి,కోశాధికారి ఓమేష్, సహాయ కార్యదర్శి షకీల్,కన్నూరి జేష్,పెయ్యాల రమేష్,వోడ్నాల లత, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

వాస్తవం : హుస్నాబాద్



గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన హుస్నాబాద్ లో జరిగింది. అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన శంకర్ (42) ఆరెపల్లిలో నివసిస్తుంటాడు. హుస్నాబాద్ పట్టణంలోనే ప్లంబర్ గా చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయమే అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు శంకర్ ను కరీంనగర్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. కాగా మృతుడికి భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండే యజమాని చనిపోవడంతో కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది.

# నెరవేరిన స్వంతింటి కల

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు

వాస్తవం : గంభీరావుపేట



గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన సొంత ఇల్లు లేక చాలామంది పేద ప్రజలు నాన అవస్థలు పడుతూ కాలం వెళ్లదీసినారని ఒక్క ఇల్లు కూడా గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో మంజూరు కాలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ఆదివారం రోజున రాజుపేట గ్రామంలో లబ్ధిదారులతో కలుపుకొని ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం లో పర్శ హన్మాండ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పంపిన సారె చీరె లను పర్శ హన్మాండ్లు లబ్ధిదారులకు అందించారు. అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ కారే విజయ రాజేందర్లు గత 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ కాలం వెళ్ళదీశారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు మంజూరై సంవత్సరంలోపే నిర్మించుకొని ఈరోజు గృహప్రవేశం చేయడము హర్షనియమన్నారు. 30 సంవత్సరాల స్వంత ఇంటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు దిద్ది నవీన్, అల్లె రాజయ్య, దిడ్డి సతీష్, దిడ్డి బాలరాజు, ముడికే దేవ చంద్రం, ముడికె దేవయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ చైర్మన్ కవిత ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి

వాస్తవం : జూబ్లీహిల్స్

ఎండలు పెరుగుతున్నాయి. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలకు తనవంతు ఏదైనా చేయాలనే ఆలోచనతో ప్రజల దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించి అమీర్పేట్ సోనాభాయ్ టెంపుల్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కోతలాపురం కవిత తన శ్రీవారు కోతలాపురం వినయ్ కుమార్ కి తన ఉద్దేశం తెలుపగా, వారు సమ్మతించారు. ఆదివారం ఈ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవిత ఆహ్వానం మేరకు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి,. ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ భార్గవి, లక్ష్మీ, మారుతి, మధు యాదవ్, సుధాకర్ నాగరాజు నర్సింగ్ గౌడ్, సత్తన్న చక్రి, తెలంగాణ శేఖర్, కదిర్,మిట్టి, సంతోష్ కుమార్,శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. మొదట మజ్జిగ పంపిణీ కవిత, దేదీప్య చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతిరోజు ఈ చలివేంద్రం కార్యక్రమం కొనసాగుతుందని చల్లటి నీరు ప్రజలకు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ప్రారంభించామని కవిత తెలిపారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110